# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
http://vaasthavanestham.com

సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
• జిల్లా బ్యూరో చీఫ్‌లు
• జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
• నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
• మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 3 | సంచిక : 55 | ఆదివారం 19 జనవరి 2025 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# అక్రమ వెంచర్....
# అడ్డగోలు అమ్మకాలు!?



- అమ్మకాలు సరే... అనుమతుల జాడేది..
- కొనుగోలుదారులకు బురిడీ..
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- కొనుగోలుదారులను దగా చేస్తున్న రియాల్టర్, మధ్య దళారులు
- గిఫ్ట్ డీడ్ గా చేసి ప్లాట్ల విక్రయాలు

వాస్తవ నేస్తం,అదిలాబాద్ బ్యూరో

రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ లేఅవుట్లతో చెలరేగిపోతున్నారు. అనుమతులు లేకుండానే వ్యవసాయ భూముల్లో వెంచర్లు వేసి యథేచ్ఛగా విక్రయాలు సాగిస్తున్నారు. వెంచర్ లో ఎర్ర మట్టితో స్వల్పంగా రోడ్లు వేసి, మధ్య దళారులను రంగంలోకి దింపి కొనుగోలుదారులను ఆకర్షించేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొత్త తరహా మోసాలకు తెరలేపుతున్నారు. మాది పాత వెంచర్ అంటూ కొనుగోలుదారులకు అంటగడుతూ దగా చేస్తున్నారు.

**అడేగామ (బీ) శివారంలో...**

ఏజెన్సీ ప్రాంతమైన ఇచ్చోడ లో గత కొన్ని నెలలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోయింది. దీనిని ఆసరా చేసుకుని ఓ రియాల్టర్ జాతీయ రహదారి 44 కు సమీపంలోని అడేగామ (బీ) శివారంలో ఓ అక్రమ వెంచర్ ను ఏర్పాటు చేశాడు. దీనికి కేవలం నాలా కన్వర్షన్ అనుమతులు తీసుకొని - మిగతా3లో



## పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించింది

- ఉగ్రవాదాన్ని పెంచి పోషించడం పాకిస్థాన్ పాలిట శాపమైంది
- ఉగ్రవాదం క్రమంగా పాక్ రాజకీయాల్లోకి ప్రవేశిస్తోందన్న జైశంకర్
- సీమాంతర ఉగ్రవాదాన్ని అణిచి వేయాలని భారత్ సహా పలు దేశాలు కోరుతున్నాయని వెల్లడి
- ప్రపంచవేదికపై భారత్ ఓ నమ్మకమైన భాగస్వామి అన్న జైశంకర్

### తెలంగాణతో కలిసి పనిచేసేందుకు
## సింగపూర్ ఆసక్తి



- పలు రంగాలలో భాగస్వామ్యం కోసం ఇరుపక్షాల మధ్య చర్చలు
- సింగపూర్ పర్యావరణ, వాణిజ్య ఇన్‌చార్జ్ మంత్రి గ్రేస్ ఫు హై యిన్‌తో సీఎం, తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం భేటీ
- తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను సక్సస్ చేయడంలో తెలంగాణతో భాగస్వామ్యం కావడానికి సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హై యిన్ సానుకూలం

సింగపూర్

సింగపూర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండో రోజు పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా సింగపూర్ పర్యావరణ, వాణిజ్య ఇన్‌చార్జ్ మంత్రి గ్రేస్ ఫు హై యిన్‌తో సీఎం, తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం భేటీ అయ్యింది. పలు రంగాలలో భాగస్వామ్యం కోసం ఇరుపక్షాల మధ్య చర్చలు జరిగాయి. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చర్చల్లో పాల్గొన్నారు. పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాలు, నీటి నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, క్రీడలు, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం మరియు సాంకేతికత రంగాలలో తెలంగాణలో ఉన్న పెట్టుబడి అవకాశాలను సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను సక్సస్ చేయడంలో తెలంగాణతో భాగస్వామ్యం కావడానికి సింగపూర్ - మిగతా3లో



### ఢిల్లీ ప్రజలు అమాయకులు కాదు..
## రేవంత్ అబద్ధాలను నమ్మరు

- కులగణనతో రేషన్ కార్డులకు ఎందుకు ముడిపెట్టారు
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హరీశ్‌రావు
- రేషన్ కార్డుల ఎంపిక గ్రామాల్లోనే జరగాలని డిమాండ్
- ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు ఇవ్వరా?
- ఎకరంలోపు భూమి ఉన్నవారికి కూడా ఆత్మీయ భరోసా ఇవ్వాలి
- తెలంగాణలో అన్ని హామీలు అమలు చేశామని.. ఢిల్లీకి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి గొప్పలు చెబుతున్నాడు

హైదరాబాద్


కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో జనవరి 26 నుంచి కొత్తగా పలు సంక్షేమ పథకాలు ప్రారంభిస్తామని చెబుతున్న ప్రభుత్వ తీరు చూస్తే పేదలకు సంక్షేమ పథకాలు ఎలా అందించాలనే దాని కంటే కోతలు ఎలా పెట్టాలనే చూస్తున్నట్లుందని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అందరికి పరమాన్నం అని చెప్పి, అధికారంలోకి రాగానే పంగ నామాలు - మిగతా3లో

## వినీలాకాశంలో ఆవిష్కృతమవనున్న

# అద్భుత దృశ్యం!

ఈ నెల 22న వినీలాకాశంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతం కాబోతున్నది. ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు వచ్చి కనువిందు చేయనున్నాయి. ఆయా గ్రహాలు ఎలాంటి బైనాక్యులర్ల సహాయం లేకుండానే నేరుగా చూసేందుకు అవకాశం ఉంటుంది. ఈ నెల 22వ తేదీ నుంచి 31 వరకు గ్రహాలు ఒకో వరుసలోకి రాబోతున్నాయి. గ్రహాలు ఒకేవరుసలో చాలా అరుదుగా కనిపిస్తాయి. గ్రహాలు ఒకే వరుసలోకి రావడాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్‌గా ఖగోళ నిపుణులు పేర్కొంటున్నారు. శుక్రుడు, అంగారకుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్ గ్రహాలు ఒకే వరుసలోకి రానున్నాయి. చాలా అరుదుగా గ్రహాలన్నీ ఒకే వరుసలోకి వస్తుంటాయి. ఈ దృగ్విషయాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్, పరేడ్ ఆఫ్ ప్లానెట్స్‌గా పిలుస్తుంటారు. వాస్తవానికి గ్రహాలకు మధ్య భారీగానే దూరం ఉంటాయి. గ్రహాలు ఏవీ అంతరిక్షంలో వరుస క్రమంలో ఉండవు. కానీ, మనకు భూమిపై నుంచి చూసిన సమయంలో ఒకే వరుసలో దర్శనమిస్తాయి. ఈ దృశ్యాన్ని బైనాక్యులర్స్ ద్వారా చూస్తే మాత్రం మరింత స్పష్టంగా కనిపిస్తాయి. శుక్రుడు, కుజుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్‌లను చూసేందుకు ఫిబ్రవరి ప్రారంభం ఉత్తమమైన సమయంగా ఖగోళ నిపుణులు పేర్కొంటున్నారు.

ఇక మార్చిలో అరుణగ్రహం, బృహస్పతి, యురేనస్, వీనస్, నెప్ట్యూన్, శని, మెర్క్యూరీ గ్రహాలు ఒకేవరుసలోకి వచ్చి కనువిందు చేయనున్నాయి. దీన్ని గ్రేట్ ప్లానెటరీ అలైన్‌మెంట్‌గా పిలుస్తారు. ఈ ఖగోళవిందును టెలిస్కోప్ సహాయం లేకుండా చూడొచ్చు. కానీ, స్పష్టంగా నాలుగు గ్రహాలు మాత్రమే కనిపిస్తాయి. నెప్ట్యూన్, యురేనస్ గ్రహాలను చూసేందుకు టెలిస్కోప్ అవసరమవుతుంది. సూర్యాస్తమయం తర్వాత రాత్రి 8.30 గంటల నుంచి ఆకాశంలో ఈ అద్భుత




దృశ్యం ఆవిష్కృతమవుతుంది. ఆ సమయంలోనే అన్ని గ్రహాలు ఒకేవరుసలో దర్శనమిస్తాయి. రాత్రి 11.30 గంటల తర్వాత మళ్లీ కనిపించవు. కానీ, బృహస్పతి, మార్స్, యురేనస్ గ్రహాలు కనిపిస్తాయి. ఆ తర్వాత మళ్లీ కనిపించకుండా పోతాయి. ఈ నెల 22 నుంచి 31 వరకు ఆయా గ్రహాలను భూమిపై నుంచి నేరుగా చూడొచ్చు. శని, బుధుడు, నెప్ట్యూన్ సూర్యాస్తమయం సమయంలో సూర్యుడికి దగ్గరగా వెళ్తాయి. మెర్క్యూరీ, శని, నెప్ట్యూన్ సూర్యుడికి చాలా దగ్గరగా వెళ్లడంతో గ్రహాలు భూమిపైకి కనిపించడం తగ్గిపోతుంది. శుక్ర గ్రహం సైతం అంతగా కనిపించేందుకు ఛాన్స్ ఉండదు. బృహస్పతి, అంగారకుడు, యురేనస్ సైతం మాత్రమే కొద్దివారాల పాటు అలాగే ఉంటాయి. ఈ అరుదైన దృశ్యాన్ని అమెరికా, మెక్సికో, కెనడా, భారత్‌లో చూసేందుకు అవకాశం ఉంది. జనవరి 22 నుంచి 31 వరకు మాత్రమే స్పష్టంగా కనిపిస్తాయి. ఆయా గ్రహాలను చూసేందుకు వీలైనంత వరకు ఎక్కువగా చీకటిగా ఉండే ప్రాంతాలకు వెళ్లడం మంచిది. ఎందుకంటే లైట్ల వెలుతురులో అంత స్పష్టంగా కనిపించకపోవచ్చు. అందుబాటులో టెలిస్కోప్ ఉంటే గ్రహాలను మరింత స్పష్టంగా తిలకించేందుకు అవకాశం ఉంటుంది. మరి మీరు కూడా ఈ ఖగోళ వింతను చూడడం మరిచిపోవద్దు.

# రెడీ అవుతున్న ఇస్రో బాహుబలి

**బెంగళూరు :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తక్కువ కాలంలో అత్యంత క్లిష్టమైన కీలకమైన ప్రయోగాలను సక్సెస్ చేసి అగ్రదేశాల సరసన నిలబడగలిగింది. ఒకప్పుడు స్పేస్ లో అద్భుతాలు చేయడం అంటే రెండు మూడు దేశాలకు మాత్రమే పరిమితం. అమెరికా, రష్యా, చైనా లాంటి దేశాలకు మాత్రమే సాధ్యమైన అనేక ప్రయోగాలను ఇప్పుడు ఇస్రో చేసి చూపిస్తోంది. నాలుగు దశాబ్దాల క్రితం అంతరిక్ష ప్రయోగాలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టిన భారత్‌ను చూసి చాలా దేశాలు అవహేళన చేశాయి. అలాంటి దేశాలకు ఏమాత్రం తీసిపోని విధంగా కీలకమైన ప్రయోగాలను సొంతంగా భారత్ సక్సెస్ చేసి ప్రపంచానికి చాటింది. మ్యాన్ మిషన్ కు సిద్ధమైన ఇస్రో అందుకోసం సొంతంగా భారీ లంచ్ ప్యాడ్ ను సిద్ధం చేస్తోంది. బాహుబలి లాంచ్ ప్యాడ్‌ను ఇస్రో కొత్తగా నిర్మిస్తుంది. ఈ లంచ్ ప్యాడ్ గురించి ఇటీవల పలు ఆసక్తికర వివరాలను వెల్లడించింది.కేంద్రం ఇందుకోసం ఇప్పటికే నిధులను విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది. రూ.3,985 కోట్లను మూడో లాంచ్ ప్యాడ్ కోసం ఆమోదం తెలిపింది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని శ్రీహరికోటలో ఇప్పటికే రెండు లాంచ్ ప్యాడ్లు అందుబాటులో ఉన్నాయి. మొదటి లాంచ్ ప్యాడ్ 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేయగా రెండో లాంచ్ ప్యాడ్ 20 ఏళ్ల క్రితం నిర్మించింది ఇస్రో. అయితే భారత్ భవిష్యత్తులో చేపట్టనున్న కీలక ప్రయోగాలకు ఇప్పుడు ఉన్న లాంచ్ ప్యాడ్‌లకు మించిన కెపాసిటీతో కూడిన లాంచ్ ప్యాడ్ అవసరం ఉంది. ప్రస్తుతం ఇస్రో ప్రయోగిస్తున్న రాకెట్ల ద్వారా రెండు నుంచి నాలుగు టన్నుల బరువున్న ఉపగ్రహాలను మాత్రమే నింగిలోకి పంపగలిగే సామర్థ్యం ఉంది. ఇస్రో త్వరలో చేపట్టనున్న మ్యాన్ మిషన్ గగన్యాన్ ప్రాజెక్టు కోసం భారీ రాకెట్ ద్వారా వ్యోమ నౌకలను అంతరిక్షంలోకి పంపాల్సి ఉంటుంది. అందుకోసం అత్యంత బరువైన మాడ్యూల్ ను అంతరిక్షంలోకి పంపాల్సి ఉంటుంది. అలాగే 235 కి భారత్ అంతరిక్షంలో సొంతంగా స్పేస్ స్టేషన్ ఏర్పాటు కూడా పూర్తి



చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2040లో చంద్రుడిపై భారత్ చెందిన వ్యోమగాములు అడుగు పెట్టాలని లక్ష్యంగా ఉంది. అలాంటప్పుడు రాకెట్ బరువు కాకుండా రాకెట్ ద్వారా తీసుకెళ్లే మాడ్యూల్ దాదాపు 70 నుంచి 75 టన్నుల బరువు ఉన్న పేలోడ్ని సైతం అంతరిక్షంలోకి పంపే సామర్థ్యం గల రాకెట్లను తయారు చేయాల్సి ఉంటుంది.ఇలాంటి న్యూ జనరేషన్ లాంచ్ వెహికల్ ఇస్రో రూపొందించాలన్నీ, ఇతర రాకెట్లను ప్రయోగించాలన్నా భారీగా లాంచ్ ప్యాడ్ సామర్థ్యం కూడా పెంచాల్సి ఉంటుంది. అలాగే అంతరిక్షంలోకి వెళ్లి తిరిగి భూమి మీదకు వచ్చే స్పేస్ షటిల్ ల్యాండ్ అయ్యేందుకు ఒక రన్ వే కూడా అవసరం. ఆ రన్ వే కూడా నిర్మించేందుకు ఇస్రో ప్లాన్ చేసుకుంటుంది. తాజాగా నిర్మించనున్న మూడో లాంచ్ ప్యాడ్ అందుబాటులోకి వస్తే తక్కువ సమయంలో ఎక్కువ ప్రయోగాలు చేసేందుకు అవకాశం ఉంటుంది. ఒక్కో రాకెట్ తయారీ పూర్తయిన తర్వాత లాంచ్ ప్యాడ్ తీసుకువెళ్లి ప్రయోగం పూర్తి చేసేందుకు వారం నుంచి పది రోజులు సమయం పడుతుంది. ప్రస్తుతం రెండు లాంచ్ ప్యాడ్లు మాత్రమే ఉండగా మూడో లాంచ్ ప్యాడ్ అందుబాటులోకి వస్తే ప్రయోగాల సంఖ్య మరింత పెంచే అవకాశం ఉంటుంది. ఇస్రో ఇప్పటివరకు రూపొందించిన పీఎస్ఎల్వీ , జీఎస్ఎల్వి, మార్క్ 3 తరహా వాహక నౌకలు ఉండగా ఇటీవల ఎస్ఎస్ఎల్వి పేరుతో చిన్న తరహా రాకెట్లను రూపొందించి ప్రయోగం చేసింది. ఈ తరహా రాకెట్ల ప్రయోగం కోసం ప్రత్యేకంగా తమిళనాడులోని కులశేఖర పట్టణంలో లాంచ్ ప్యాడ్ ను ఏర్పాటు చేస్తోంది. అంటే ఇస్రో చేపట్టే రాకెట్ ప్రయోగాల కోసం మొత్తం నాలుగు లాంచ్ ప్యాడ్లు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం ఏడాదికి 10 నుంచి 15 వరకు మాత్రమే ఉన్న ఇస్రో చేపట్టే ప్రయోగాల భవిష్యత్తులో 100కు మించి ఉండేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి

# కేజ్రీవాల్‌పై దాడి, భగ్గుమన్న ఆప్

**న్యూఢిల్లీ:** ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కారుపై రాళ్ల దాడి జరిగింది. ఆయన ఈరోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆయన కారుపై రాళ్లను విసిరారు. రాళ్ల దాడిపై ఆమ్ ఆద్మీ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఊహించని ఘటన చోటుచేసుకుంది. 'ఆమ్ ఆద్మీ పార్టీ' జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై ఇటుకలు, రాళ్లతో దాడి జరిగింది. శనివారంనాడు న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఆయన ఎన్నికల ప్రచారంలో ఉండగా ఈ ఘటన చోటుచేసుకున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. బీజేపీ 'గూండాలే' ఈ దాడికి పాల్పడినట్టు ఆప్ ఒక ట్వీట్‌లో ఆరోపించింది. ఇందుకు సంబంధించిన వీడియోను పోస్ట్ చేసింది. "ఓటమి భయంతో బీజేపీ అరవింద్ కేజ్రీవాల్‌పై దాడికి గూండాలను ఉసిగొల్పింది. ఎన్నికల ప్రచారంలో ఉండగా కేజ్రీవాల్‌ను గాయపరిచి ప్రచారం నుంచి దూరంగా



ఉండేలా చేసేందుకు బీజేపీ అభ్యర్థి పర్వేష్ గూండాలు ఇటుకలు, రాళ్లు ఆయనపై విసిరారు. బీజేపీ పిరికిపంద దాడులకు కేజ్రీవాల్ భయపడే ప్రసక్తేలేదు. ఢిల్లీ ప్రజలు మీకు (బీజేపీ) గట్టి గుణపాఠం చెబుతారు" అని ఆ పోస్ట్‌లో ఆప్ పేర్కొంది. బీజేపీకి ఓటమి భయం పట్టుకుందని ఆమ్ ఆద్మీ పార్టీ ఎక్స్ వేదికగా విమర్శించింది. ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ ఆ పార్టీ ఆందోళనకు గురవుతోందన్నారు. అందుకే కేజ్రీవాల్ ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించింది. కేజ్రీవాల్ ప్రచారం చేస్తుండగా బీజేపీకి చెందిన కొందరు కాన్వాయ్‌పై రాళ్లు రువ్వారని వెల్లడించింది. ఇలాంటి చర్యలకు ఆమ్ ఆద్మీ పార్టీ భయపడదని స్పష్టం చేసింది. ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు బుద్ధి చెబుతారని, ఇందుకు సంబంధించి రాళ్ల దాడి వీడియోను ఆమ్ ఆద్మీ పార్టీ పోస్ట్ చేసింది.

### పర్వేష్ వర్మ కౌంటర్

'ఆప్' చేసిన ఆరోపణలను పర్వేష్ వర్మ తిప్పికొట్టారు. అరవింద్ కేజ్రీవాల్ వాహనం ఇద్దరు యువకులను ఢీకొట్టిందని ఆయన తెలిపారు. కేజ్రీవాల్‌ను ప్రశ్నించేందుకు వచ్చినప్పుడు కారుతో ఆ యువకులను ఢీకొట్టారని, ఆ ఇద్దర్నీ లేడీ హార్డింగ్ ఆసుపత్రికి తరలించారని చెప్పారు. ఓటమి తప్పదని గ్రహించిన కేజ్రీవాల్ ప్రజల ప్రాణాలను కూడా లెక్కచేడయం లేదని ఆరోపించారు. గాయపడిన యువకులను పరామర్శించేందుకు ఆసుత్రికి వెళ్తున్నట్టు పర్వేష్ వర్మ ఒక 'ట్వీట్' లో తెలిపారు.

## ఉల్లి ధరలకు రెక్కలు..



హొసూరు(బెంగళూరు): ఉల్లి ధరలు పరుగులు పెడుతున్నాయి. స్థానికంగా పండించే చిన్న రకం ఉల్లి ధర అమాంతం పెరిగింది. నిన్న, మొన్నటి దాకా రూ.70 ఉన్న కేజీ ధర కిలో రూ.100 పలికింది. కృష్ణగిరి జిల్లాతోపాటు పొరుగున సరిహద్దు ప్రాంతాల్లో ఉల్లి సాగు తగ్గడం కూడా కారణమని వ్యాపారులు పేర్కొంటున్నారు. హొసూరు పరిసర ప్రాంతాల్లో విస్తారంగా చిన్న ఉల్లిపాయ సాగు చేస్తుంటారు. అదేవిధంగా రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న అత్తిబెలె, ఆనేకల్ ప్రాంతాల్లో కూడా సాగు చేస్తుంటారు. ఇక్కడి పంటలు స్థానికంతోపాటు విదేశీ మార్కెట్‌లకు కూడా ఎగుమతి అవుతుంటాయి. ప్రస్తుతం ఈ ప్రాంతంలో దిగుబడి తగ్గడంతో సరిహద్దుల్లో పండించిన చిన్న ఉల్లిపాయలకు డిమాండ్ పెరిగింది

## 'నన్ను తప్పుగా ఇరికించారు, ఐపీఎస్ ప్రమేయం ఉంది'.. కోర్టుకు చెప్పిన సంజయ్ రాయ్




**కోల్‌కతా:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం కేసులో తనను తప్పుగా ఇరికించారని నిందితుడు సంజయ్ రాయ్ కోర్టుకు తెలిపాడు. ఈ నేరం తాను చేయలేదని చెప్పాడు. ఈ నేరానికి పాల్పడిన వారిలో ఒక పోలీస్ అధికారి కూడా ఉన్నట్లు కోర్టుకు వెల్లడించాడు. శనివారం సీల్దాలోని సీబీఐ కోర్టు ఈ కేసుపై తీర్పు ఇచ్చింది. పోలీస్ వాలంటీర్ అయిన నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధారించింది. కోర్టులో ప్రవేశపెట్టిన నిందితుడిని ఉద్దేశించి 'నీకు శిక్ష పడాలి' అని న్యాయమూర్తి అన్నారు. కాగా, తాను ఈ నేరానికి పాల్పడలేదని నిందితుడు సంజయ్ రాయ్ కోర్టుకు తెలిపాడు. నేరానికి పాల్పడిన వారిని విచారించలేదని ఆరోపించాడు. 'నన్ను తప్పుగా ఇరికించారు. నేను ఈ నేరం చేయలేదు. హత్యాచారం చేసిన వారిని వదిలివేస్తున్నారు. ఇందులో ఒక ఐపీఎస్ కూడా ఉన్నారు' అని కోర్టుకు చెప్పాడు. మరోవైపు సీసీటీవీ ఫుటేజ్, సీబీఐ సాక్ష్యాల ఆధారంగా ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా సీల్దా కోర్టు నిర్ధారించింది. సోమవారం శిక్షలు ఖరారు చేస్తామని ప్రకటించింది. అయితే ఆ రోజు కేసు విచారణ సందర్భంగా మాట్లాడేందుకు నిందితుడికి అనుమతిస్తామని న్యాయమూర్తి తెలిపారు. కాగా, సంజయ్ రాయ్‌పై నమోదైన కేసుల సెక్షన్లు, మోపిన అభియోగాలు, సీబీఐ వాదనల మేరకు దోషిగా తేలిన అతడికి సీబీఐ కోర్టు మరణ శిక్ష విధించే అవకాశమున్నట్లు తెలుస్తున్నది.

## ఆర్ఎస్ఎస్ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై విరుచుకుపడ్డ రాహుల్‌గాంధీ



**పాట్నా :** దేశ స్వాతంత్ర్యం విషయంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ విరుచుకుపడ్డారు. ఆయన రాజ్యాంగ విరుద్ధంగా వ్యాఖ్యానించారని మండిపడ్డారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన" సంవిధాన్ సురక్ష సమ్మేళన్ " కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. " బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అణగారిన వర్గాలను నిర్లక్షం చేస్తున్నాయి. మైనారిటీ, దళితులు, రాజకీయాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ వారికి ఎలాంటి అధికారాలు ఉండడం లేదు. ఆర్ఎస్ఎస్ సహా మరికొన్ని సంస్థలే దేశాన్ని నడుపుతున్నాయి. దేశ సంపద కొందరు పారిశ్రామిక వేత్తల చేతుల్లోనే ఉంది. భారత రాజ్యాంగం ఒక పుస్తకం మాత్రమే కాదని, దళితులు ఎదుర్కొన్న అన్యాయాల గురించి అది మాట్లాడుతుంది. " అని రాహుల్ పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా కులగణన కచ్చితంగా అవసరమని, ఇది అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తుందని, రాహుల్ అన్నారు. కాగా, ఇటీవల ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్వాతంత్ర్యం విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందన్నారు. శత్రువులతో భారత్ ఎన్నో శతాబ్దాల పాటు పోరాడిందని, అయితే రామమందిర ఉద్యమం ఎవరినీ వ్యతిరేకించడానికి ప్రారంభించింది కాదన్నారు. దేశం తనను తాను మేలుకొల్పుకోవడానికి చేసింది మాత్రమేనని అన్నారు. భారత్ తన కాళ్లపై నిలిచి ప్రపంచానికి మార్గం చూపుతుందని, రామమందిర ప్రతిష్ఠాపన సందర్భంగా దేశంలో ఎలాంటి అసమ్మతి చోటుచేసుకోలేదన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ తీవ్రంగా స్పందించారు. మోహన్‌భగవత్ రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడారని విమర్శించారు.

## పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించింది



పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించిందని, ఇప్పుడు అదే ఆ దేశం పాలిట శాపమైందని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ అన్నారు. పాక్ పెంచి పోషించిన ఉగ్రవాదం ఇప్పుడు ఆ దేశాన్ని కబళిస్తోందన్నారు. ముంబైలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఉగ్రవాదం క్రమంగా పాక్ రాజకీయాల్లోకి ప్రవేశిస్తోందన్నారు. సీమాంతర ఉగ్రవాదాన్ని అణిచివేయాలని భారత్ సహా పలు దేశాలు కోరుతున్నట్లు చెప్పారు. అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఈ విషయంలో వెనుక ఉండరాదన్నారు. ఆయుధీకరణ విషయంలో భారత్ స్వావలంబన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్నేహాన్ని పెంచుకుంటూ, సమస్యలను తగ్గించుకుంటూ ప్రపంచ వేదికపై భారత్ ఓ నమ్మకమైన భాగస్వామిగా వ్యవహరిస్తోందన్నారు. పరస్పర గౌరవం, ప్రయోజనాలు, సుహృద్భావ సంబంధాలు అనే మూడు అంశాలే భారత దౌత్య విధానం అన్నారు.

# అక్రమ వెంచర్... అడ్డగోలు అమ్మకాలు...!?



-మొదటిపేజీ తరువాయి

అన్ని అనుమతులు ఉన్నాయని కొలుగోలుదారులను బురిడీ కొట్టిస్తున్నాడు. వ్యవసాయ భూమిని కొనుగులు చేసి, ప్లాట్లుగా మార్చి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నాడు. కేవలం నాల కన్వర్షన్ చేసి ప్లాట్లుగా విక్రయిస్తున్నారు. గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదు. దీనికి తోడు డిటిసిపి అనుమతులు తప్పని సరిగా ఉండాలి. ఎలాంటి అనుమతులు లేని ఈ వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన కొనుగోలుదారులు ఇండ్లు కట్టుకోవాలన్నా, బ్యాంక్ రుణాలు, ఇతర వసతులు కావాలన్నా అనుమతి పత్రాలు తప్ప కుండా జతచేయాల్సి ఉంటుంది. ఇక్కడ అవేమీ కనిపించవు. అంత మోసం.. దగా.. రియాల్టర్, మధ్య దళారులు ఆడిందే ఆట.. పాడిందే పాట అన్న చందంగా ఉంది. కొనుగోలుదారులకు భవిష్యత్తులో ఎన్ని ఇబ్బందులు ఎదురైతే మాకేంటీ...? ప్లాట్లు అమ్ముడు పోవాలి.. మా లాభం మాకు వస్తే చాలు.. అంటూ చేతులు దులుపుకుంటున్నారు.

### ఎలాంటి అనుమతులు లేవు: ఆనంద్ ఎంపీవో ఇచ్చోడ



అడేగామ (బీ) శివారంలో వెలసిన వెంచర్ కు జీపీ నుంచి ఎలాంటి అనుమతులు లేవన్నారు. అనుమతి కోసం దరఖాస్తులు చేసుకోలేదన్నారు. ఇందులో ఎవరు కూడా ప్లాట్లను కొనుగోలు చేయకూడదు. నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు ఏదైనా లే ఔట్‌లో స్థలం కొనుగోలు చేసే ముందు దానికి ప్రభుత్వ అనుమతి ఉందా లేదా అని తప్పనిసరిగా తెలుసు కోవాలి. రహదారులు, ఇతర మౌలిక వసతులు పరిశీలించి అన్ని నిబంధనల ప్రకారం ఉంటేనే ప్లాటు కొనాలి. అక్రమ లే ఔట్ విషయంలో చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.

## ఢిల్లీ ప్రజలు అమాయకులు కాదు..

# రేవంత్ అబద్ధాలను నమ్మరు

ఆరు గ్యారెంటీల్లో మొదటి హామీ మహాలక్ష్మి అమలు కాలేదని.. చివరి హామీ చేయూతకు దిక్కు లేదని హరీశ్‌రావు విమర్శించారు. మధ్యలో ఉన్న అన్ని హామీలదీ దాదాపు అదే పరిస్థితి అని.. అన్నింట్లో కోతల విధింపే అని అన్నారు. దేవుళ్ల మీద ఒట్లు పెట్టి మోసం చేసింది చాలదన్నట్లుగా.. జనవరి 26 రాజ్యాంగం అమలు లోకి వచ్చిన రోజున ప్రారంభించే కార్యక్రమాల్లోనూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇది చాలా దుర్మార్గమని మండిపడ్డారు. ప్రజలు తీవ్ర ఆగ్రహ ఆవేశాలతో ఉన్నారని అన్నారు. పాపం రేవంత్ రెడ్డిది అయితే.. శాపం అధికారులకా అని ప్రశ్నించారు.

రేషన్ కార్డుల విషయంలో రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు. రేషన్ కార్డుల ఎంపిక గ్రామాల్లోనే జరగాలని డిమాండ్ చేశారు. కులగణన సర్వేకు రేషన్ కార్డులకు ఎందుకు ముడిపెట్టారని ప్రశ్నించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు ఇవ్వరా అని నిలదీశారు. కుల గణన సర్వేను బేస్ చేసుకొని, ఆ లిస్టును మాత్రమే ప్రింట్ తీసి గ్రామాలకు పంపించారని అన్నారు. ఆన్ లైన్‌లో మీ సేవలో కొన్ని లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారని గుర్తుచేశారు. ప్రజా పాలన సమయంలోనూ దరఖాస్తులు చేశారని తెలిపారు. ఆ దరఖాస్తులు అన్నింటినీ చెత్తబుట్టలో వేశారని అన్నారు. ప్రజాపాలనలో 11లక్షల దరఖాస్తులు వస్తే ఎందుకు పరిశీలించడం లేదని ప్రశ్నించారు. మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను ఎందుకు పరిశీలించడం లేదని నిలదీశారు. కుల గణన సర్వే చేసేటపుడు ఇది ఆప్షనల్ మాత్రమే.. బలవంతం లేదని.. ఇష్టం ఉన్న వారు మాత్రమే పాల్గొనవచ్చని చెప్పారు కదా అని ప్రశ్నించారు. ఇప్పుడు మాత్రం దాన్ని బేస్ చేసుకొని అర్హులకు రేషన్ కార్డులు రాకుండా కోతలు పెడుతున్నరని మండిపడ్డారు..

తన సిద్దిపేట నియోజకవర్గం నంగునూరులో, గట్ల మల్యాల గ్రామంలో 110 మంది ప్రజాపాలనలో దరఖాస్తు పెట్టారని.. లిస్టులో 40 మంది పేర్లు మాత్రమే ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు. అధికారులను అడిగితే హైదరాబాద్ నుంచి పేర్లు వచ్చాయి. మాకేం తెల్వదని అంటున్నారని పేర్కొన్నారు. ఈవిషయంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆందోళనలో ఉన్నరని అన్నారు. రేషన్ కార్డుల విషయంలో తమపై ప్రభుత్వం బురద జల్లే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 6,47,479 రేషన్ కార్డులను ఇచ్చామని తెలిపారు. 20,69,033 మంది లబ్ధిదారులు అదనంగా రేషన్ ఇచ్చినమని చెప్పారు. నిరుపేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలని కేసీఆర్ మానవతా దృక్పథంతో ఆలోచించి.. ఆదాయ పరిమితిని సడలించారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆదాయ పరిమితి గ్రామీణంలో 60వేలు, పట్టణంలో 75వేలు ఉంటే, దాన్ని గ్రామీణంలో లక్షా 50వేలకు, పట్టణంలో 2.50 లక్షలకు పెంచారని చెప్పారు. అంగన్ వాడీలు, ఆశాలు, ప్రైవేటు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు, పేద వర్గాలకు లాభం జరగాలని నిర్ణయం తీసుకున్నరని పేర్కొన్నారు. ఎక్కువ మందికి ఇవ్వాలనే ఆలోచన మాది.. ఎక్కువ మందికి కోత పెట్టే ఆలోచన మీది అని విమర్శించారు.

గడిచిన పదేళ్లలో ద్రవ్యోల్బణం ప్రతి సంవత్సరానికి సగటున 5.42 శాతం ఉందని.. పదేండ్లకు గానూ సుమారు 69.60 శాతం ద్రవ్యోల్బణం రికార్డు అయినట్లుగా %ూజుజణ ు ఔశీతీశ్రీ‌ఒ ధీఱఅ‌% స్పష్టం చేసిందని హరీశ్‌రావు తెలిపారు. దీని ప్రకారం, 1.7 రెట్లు ధరలు పెరుగుదల నమోదైందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50వేల ఆదాయ పరిమితిని, ద్రవ్యోల్బణం ప్రకారం గుణిస్తే 2.55లక్షలు అని తేలుతుంది. అంటే ఆనాటి లక్షా 50వేలు, ఈ నాటి 2.55లక్షలతో సమానమని వివరించారు. అదే విధంగా పట్టణ ప్రాంత 2 లక్షల ఆదాయ పరిమితిని, ద్రవ్యోల్బణం ప్రకారం గుణిస్తే 3.40లక్షలు అని తేలుతుంది. అంటే ఆనాటి లక్షల ఆదాయం, నేటి 3.40లక్షలకు సమానమని తెలిపారు. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని అనుసరించి రేషన్ కార్డుల కోసం కుటుంబ ఆదాయ పరిమితిని గ్రామీణ ప్రాంతాల్లో 2.55లక్షలుగా, పట్టణ ప్రాంతాల్లో 3.40లక్షలుగా సవరించి పెంచాలని, తద్వారా పేదలందరికీ లబ్ధి చేకూరే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అభయహస్తం మేనిఫెస్టోలో రేషన్ కార్డులపై సన్నబియ్యం సరఫరా చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి 400 రోజులు గడుస్తున్నా అతీగతీ లేదని హరీశ్‌రావు విమర్శించారు. మేనిఫెస్టోలో మేము పెట్టక పోయినప్పటికీ రేషన్ కార్డు ద్వారా కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి ఇచ్చే బియ్యాన్ని 4కేజీల నుంచి 6కేజీలకు పెంచామని తెలిపారు. కుటుంబానికి 20కేజీలే ఉన్న పరిమితిని ఎత్తివేసి, ఎంతమంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 6 కేజీలు ఇచ్చామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టకపోయినా తెలంగాణ ఏర్పడిన ఆరు నెలల్లోనే 1.1.2015 నుంచి మధ్యాహ్న భోజనం, గురుకులాలు, హాస్టళ్లకు సన్న బియ్యం సరఫరా చేశామన్నారు.

# దీపాదాస్ మున్షీ తప్పిస్తారని ప్రచారం

కింది మీద పడి పదేళ్ల తర్వాత పార్టీ పవర్‌లోకి వచ్చింది. వన్ ఈయర్ పాలన కూడా కంప్లీట్ అయింది. అయినా పార్టీ పరంగా ఏదో లోటు ఉందని భావిస్తోందట హస్తం పార్టీ హైకమాండ్. పార్టీలో ప్రక్షాళన చేయాలని ఫిక్స్ అయ్యారట. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ నుంచే మార్పులు, చేర్పులు మొదలు పెడుతారని చర్చ జరుగుతోంది. త్వరలోనే టీపీసీసీ పూర్తిస్థాయి కార్యవర్గ ఏర్పాటు చేస్తారట. అంత కంటే ముందే ఏఐసీసీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షిని తప్పిస్తారన్న టాక్ వినిపిస్తోంది.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వచ్చి ఏడాది అయిపోయింది. పీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు చేపట్టి కూడా 4 నెలలు దాటిపోయింది. అయినా ఇప్పటివరకు పీసీసీ కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయలేదు. గతంలో పీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి ఉన్నప్పుడు నియమించిన పాత కార్యవర్గమే కొనసాగుతూ వస్తోంది. రాష్ట్ర కాంగ్రెస్‌కు కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రయత్నించినప్పటికీ అధిష్టానం నుంచి గ్రీన్‌సిగ్నల్ రాలేదట. దీంతో పార్టీ పదవులపై ఆశలు పెట్టుకున్న ఆశావహులంతా ఇంకెప్పుడు ఢిల్లీ పెద్దల నుంచి అనుమతి లభిస్తుందా అని ఆశగా ఎదురు చూస్తున్నారట.ఇటీవల ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం తర్వాత దేశవ్యాప్తంగా పార్టీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని నిర్ణయించిందట హైకమాండ్. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడంపై దృష్టిపెట్టిన అధిష్టానం పెద్దలు..ముందుగా చాలా రాష్ట్రాల పార్టీ వ్యవహారాల ఇంచార్జ్‌లు, ప్రధాన కార్యదర్శులను మార్చాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే తెలంగాణలో కూడా త్వరలోనే భారీ మార్పులు, చేర్పులు ఉంటాయనే సంకేతాలు ఇచ్చారట. అయితే పీసీసీ ప్రక్షాళన కంటే ముందు తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షీని మార్చాలని అధిష్టానం



భావిస్తున్నట్లు టాక్.దీపా దాస్ మున్షీని తప్పించాలని ఢిల్లీ పెద్దలు నిర్ణయించడానికి చాలా కారణాలు ఉన్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. చాలామంది తెలంగాణ కాంగ్రెస్ నేతలు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్‌మున్షీ వైఖరిపై అసంతృప్తితో ఉన్నారట. అధికార పార్టీకి ఇంచార్జ్‌గా ఉన్న దీపా దాస్ మున్షి వ్యవహరించే తీరు ఇది కాదన్నది మెజార్టీ నేతల అభిప్రాయంగా తెలుస్తోంది.పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేయడంలో ఆమె ఫెయిల్ అయ్యారని భావిస్తున్నారట నేతలు. ఎన్నికల సమయంలో కొంతమందికి పట్టుబట్టి టికెట్లు ఇప్పించారని, ఇప్పుడు కూడా మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో తనకు నచ్చిన కొన్ని పేర్లను తెర మీదకి తెస్తున్నారంటూ సీనియర్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి లాంటి వారు ఈ విషయాన్ని బహిరంగంగానే చెప్పేయడం పార్టీలో చర్చనీయాంశమైంది.పార్టీలో సీనియర్లను ఏ మాత్రం పట్టించుకోకుండా..దీపా దాస్ మున్షి తనకంటూ ఓ వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారని పార్టీ వర్గాలు చెప్పుకుంటున్నాయి. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డి సహా, మంత్రులు, ప్రభుత్వంలో కీలకంగా ఉన్నవారితో దీపాదాస్‌కు ఏ మాత్రం కోఆర్డినేషన్ లేదని అంటున్నారు. అందుకే ప్రభుత్వానికి, పార్టీకి మధ్య సమన్వయం లోపించిందని నేతలు వాపోతున్నారు. ఈ విషయాలన్నీ నేతలు వరుసగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లడంతో ఢిల్లీ పెద్దలు కూడా దీపాదాస్ తీరుపై నివేదిక తెప్పించుకున్నారని తెలుస్తోంది.అందులో భాగంగానే మొన్న గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశానికి ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రత్యేకంగా హాజరయ్యారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మొత్తానికి పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీని తప్పించి..తెలంగాణ కాంగ్రెస్‌లో ప్రక్షాళన మొదలుపెడుతామని ఢిల్లీ నుంచి సంకేతాలు వస్తున్నట్లు చెబుతున్నారు. దీంతో త్వరలోనే పీసీసీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తారని..ఆశల పల్లకిలో ఉన్నారు ఆశావహులు. అయితే దీపాదాస్ మున్షిని తప్పిస్తారా ఒకవేళ తప్పిస్తే ఇంచార్జ్‌గా రాబోయే నేత ఎవరనేది ఆసక్తిరేపుతోంది.

## తెలంగాణతో కలిసి పనిచేసేందుకు సింగపూర్ ఆసక్తి

-మొదటిపేజీ తరువాయి

మంత్రి గ్రేస్ ఫు హై యిన్ సానుకూలంగా స్పందించారు. నెట్ జీరో ఫ్యూచర్ సిటీ, మూసీ రివర్, పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి నిర్వహణ తెలంగాణ ప్రణాళికలపై కలిసి పనిచేయడానికి సింగపూర్ మంత్రి ఆసక్తి చూపారు.

**రౌండ్ టేబుల్ మీటింగ్..**

అలాగే.. సింగపూర్ సెమీ కండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్‌తో తెలంగాణ ఐటీ ఇండస్ట్రీ మినిస్టర్ శ్రీధర్ బాబు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తెలంగాణలో సెమీకండక్టర్ పరిశ్రమల స్థాపన అవకాశాలపై మేధోమధన చర్చ నిర్వహించారు. సెమీకండక్టర్ రంగంలో సింగపూర్ సాధించిన అభివృద్ధి, ఉత్తమ పద్ధతులు, నేర్చుకున్న పాఠాలను ఎస్ఎస్ఐఏ ప్రతినిధులు వివరించారు. ప్రపంచ పెట్టుబడిదారులకు తెలంగాణలో ఉన్న అవకాశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పరిశ్రమలకు ఆహ్వానం పలికారు. తెలంగాణ ఆహ్వానానికి ఎస్ఎస్ఐఏ సానుకూలంగా స్పందించింది. ఈ ఏడాది చివర్లో హైదరాబాద్‌ను సందర్శించి, అవకాశాలను ఎస్ఎస్ఐఏ బృందం పరిశీలించనుంది. సింగపూర్‌కు చెందిన దిగ్గజ సెమీ కండక్టర్ ఇండస్ట్రీల ప్రతినిధులు, ఎస్ఎస్ఐఏ చైర్మన్ అప్లైడ్ మెటీరియల్స్, ఇంక్. రీజినల్ ప్రెసిడెంట్ బ్రియాన్ టాన్, ఎస్ఎస్ఐఏ వైస్ చైర్మన్, గ్లోబల్ ఫౌండ్రీస్ సింగపూర్ సీనియర్ వీపీ టాన్ యూ కాంగ్, ఎస్ఎస్ఐఏ కార్యదర్శి ఇన్ఫినియన్ టెక్నాలజీస్ ఆసియా పసిఫిక్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రెసిడెంట్ ఎండీ సీ.ఎస్ చువా హాజరయ్యారు.

**తొలిరోజు ఇలా...**

కాగా.. సింగపూర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలిరోజు పర్యటన కూడా విజయవంతంగా సాగింది. సింగపూర్ విదేశాంగ మంత్రితో సీఎం భేటీ అయ్యారు. అదేవిధంగా ఐటీఈ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూషన్‌కు సహకారం కోసం ఐటీఈతో ఒప్పందాన్ని కుదుర్చుకుంది తెలంగాణ ప్రభుత్వం.

## రాష్ట్రంలో కొత్త డిపోలు



-మొదటిపేజీ తరువాయి

సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు.బోర్డు అనుమతి లభించిన నూతన డిపోలు, బస్ స్టేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.రాష్ట్రంలో పలు కొత్త బస్ డిపోలు, బస్ స్టేషన్ల నిర్మాణం, బస్ స్టేషన్ల విస్తరణకు ఆర్టీసీ బోర్డు అనుమతి. పెద్దపల్లి జిల్లా, పెద్దపల్లిలో కొత్త బస్ డిపో కోసం నిర్మాణం కోసం రూ.11.70 కోట్లు కేటాయిస్తూ అనుమతులు . ములుగు జిల్లా ఏటూరునాగారంలో కొత్త బస్ డిపో నిర్మాణం కోసం రూ.6.28 కోట్లు కేటాయిస్తూ అనుమతులు . ములుగు జిల్లా ములుగు లో కొత్త బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ. 5.11 కోట్లు కేటాయిస్తూ అనుమతులు . సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో కొత్త బస్ స్టేషన్ కోసం రూ. 3.75 కోట్లు కేటాయిస్తూ అనుమతులు .ఖమ్మం జిల్లా మధిరలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ.10.00 కోట్లు కేటాయిస్తూ అనుమతులు ములుగు జిల్లా మంగపేటలో కొత్త బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 51.00 లక్షలు కేటాయిస్తూ అనుమతులు, పెద్దపల్లి జిల్లా మంథని బస్ స్టేషన్ విస్తరణ కోసం రూ.95.00 లక్షలు కేటాయిస్తూ అనుమతులు . సూర్యాపేట జిల్లా కోదాడ్ వద్ద ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ. 17.95 కోట్లు కేటాయిస్తూ అనుమతులు 9. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రాబోయే "సరస్వతి పుష్కరాల" దృష్ట్యా ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 3.95 కోట్లు కేటాయిస్తూ ఆర్టీసీ బోర్డు అనుమతులు ఇచ్చింది.

## త్వరలోనే రాష్ట్రానికి కొత్త అధ్యక్షుడు

-మొదటిపేజీ తరువాయి



మండల కమిటీల్లో సగానికి పైగా బీసీలకే అధ్యక్ష బాధ్యతలను అప్పగించామని చెప్పారు. పార్టీలో మహిళలకు 33 శాతం పదవులు ఇస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రచారం చేసినంత మాత్రాన ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు పడతాయా? అని ప్రశ్నించారు. ఉచితాలు వద్దని బీజేపీ ఎప్పుడూ చెప్పలేదని... రాష్ట్ర ఆదాయ వనరులు చూసుకొని పథకాలను అమలు చేయాలని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారమే ఏపీకి నిధులను కేటాయించామని చెప్పారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు బీజేపీకి మాత్రమే ఉందని వ్యాఖ్య**

చెరువుల ఆక్రమణను అరికట్టే చట్టం గతంలోనూ ఉందని, పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు ఆయన హైదరాబాద్‌లో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని స్థితిలో ఉందని విమర్శించారు. ఏడు నెలలుగా జీహెచ్ఎంసీ పరిధిలో వీధిలైట్ల నిర్వహణకు నిధులు రావడం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దానిని కొనసాగిస్తోందన్నారు. మెట్రో రైల్ రెండో దశకు కేంద్ర ప్రభుత్వం నుంచి సాయం అందుతోందన్నారు. ఇది తమ బాధ్యత అని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు బీజేపీకి మాత్రమే ఉందన్నారు.

## ఫార్ములా ఈ కేసు.. ఏసీబీ ముందుకు ఆ కంపెనీ ప్రతినిధులు

హైదరాబాద్, జనవరి 18: ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో ఏసీబీ విచారణకు ఎస్ నెక్ట్స్ జెన్ కంపనీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కేసులో ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిను ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే. 2022 అక్టోబర్ 25న జరిగిన తొలి ఒప్పందంపై కంపెనీ ప్రతినిధులను ఏసీబీ ప్రశ్నిస్తోంది. సీజన్ 9, తర్వాత రేస్‌ల నిర్వహణ బాధ్యత నుంచి తప్పుకోవడంపై ఆరా తీస్తున్నారు. సీజన్ 9 మిగతా రెండు విడతల డబ్బులు ఎందుకు చెల్లించలేదో అని అడిగి తెలుసుకుంటున్నారు. సీజన్ 9 కోసం కేవలం ఒక దఫా రూ.30 కోట్లు మాత్రమే గ్రీన్‌కో చెల్లించింది. మిగతా రెండు విడతల డబ్బులు ఎఫ్ఈవోకు గ్రీన్‌కో ఎగ్గొట్టింది. సీజన్ 10 తో పాటు నాలుగు సీజన్‌లకు ఒప్పందం చేసుకున్నప్పటికీ ఎందుకు వెనక్కి వెళ్లిందో అని నెక్ట్స్ జెన్ కంపనీ ప్రతినిధులను ఏసీబీ ప్రశ్నించనుంది. అగ్రిమెంట్ ఉల్లంఘనకు ప్రధాన కారణం ఏంటో అని గ్రీన్‌కోను క్వశ్చన్ చేయనుంది. బీఆర్ఎస్ పార్టీకి ఇచ్చిన ఎలక్టొరల్ బాండ్స్ తేదీలపైనా ఏసీబీ దృష్టిసారించింది.

# సంపాదకీయం

## ఈ తీర్పు మనువాదులకు చెంపపెట్టు!

ఉన్నది ఉన్నట్లు చెప్పినా తమ మనోభావాలను దెబ్బ తీశారంటూ దెబ్బలాటలకు దిగుతున్న పరిస్థితి. తరతరాలుగా జరుగుతున్నదే. భూమి చుట్టూ సూర్యుడు తిరుగుతున్నాడని నాటి క్రైస్తవ మతగ్రంథాలు, జ్యోతిష గ్రంథాలు చెప్పినది వాస్తవం కాదని సూర్యుడి చుట్టూ భూమి తిరుగుతున్నదని నిరూపించిన ఖగోళ శాస్త్రజ్ఞుడు నికోలస్ కోపర్నికస్‌పై ఐదు వందల సంవత్సరాల క్రితమే నాటి క్రైస్తవ మతవాదులు దాడి చేశారు, మూర్ఖుడని నిందించారు. చరిత్రలో ఏ మతవాదీ నిజాన్ని అంగీకరించిన దాఖలా లేదు. మన దేశంలో హిందుత్వ, ఇస్లామిక్, క్రైస్తవ మతవాదులు దానికి అతీతులు కాదు. అలాంటి వారికి 2025 జనవరి మొదటి వారంలో మద్రాస్ హైకోర్టు చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చింది. తమిళనాడులో విడుతలై చిరుతాయిగల్ కచ్చి (విసికె) అనే పార్టీ ఎంపీ తిరుమావళవన్. అతని మీద 2020లో ఒక ప్రైవేటు కేసు నమోదైంది. అదేమిటంటే పెరియార్ అనే యూట్యూబ్ ఛానల్‌లో ఫిర్యాదుదారు ఒక కార్యక్రమాన్ని చూశారు. తిరుమావళవన్ మరొక వ్యక్తితో కలసి హిందూ మహిళల గురించి బహిరంగంగా చెప్పిన మాటలు వారి స్థాయిని దిగజార్చేవిగా ఉన్నాయని, వారి గురించి ఒక తప్పుడు కథనాన్ని చెప్పారని, వాటిని విని ఒక హిందువుగా అవమానకరంగా భావించానని, తన మనోభావాలను దెబ్బతీసేవిగా ఉన్నందున తగిన చర్యలు తీసుకొని శిక్షించాలన్నది కేసు సారం. ఆ కేసులో పసలేదని దాన్ని కొట్టివేయాలంటూ తిరుమావళవన్ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. దాని మీద విచారణ జరిపిన న్యాయమూర్తి పి.వేలుమురుగన్ కేసును కొట్టివేస్తూ తీర్పు చెప్పారు. కరోనా సమయంలో 'పెరియార్-భారత రాజకీయాలు' అనే అంశంపై యూరోపియన్ పెరియార్ అంబేద్కర్ కామ్రేడ్స్ ఫెడరేషన్ నిర్వహించిన అంతర్జాతీయ అంతర్జాల సమావేశంలో తిరుమావళవన్ ప్రసంగించారు. దానిలో మనుస్మృతిలో ఉన్న కొన్ని అంశాలను ప్రస్తావించారు. అవి తమ మనోభావాలను దెబ్బ తీశాయన్నది కేసు. అయితే తిరుమావళవన్ మనుస్మృతిలో ఉన్న అంశాలను ప్రస్తావించి వాటికి అర్థం చెప్పారు. తానుగా కొత్తగా చెప్పిందేమీ లేనందున ఎలాంటి చర్య తీసుకోనవసరం లేదంటూ న్యాయమూర్తి కేసును కొట్టివేశారు. తిరోగామి భావజాలం గురించి గతంలోనే అనేక మంది చీల్చి చెండాడారు. వాటిని పునశ్చరణ చేయవచ్చు, మరింతగా వివరించవచ్చు. అంతే కాదు ఈ తీర్పుతో ఒకటి స్పష్టమైంది. ఎవరినీ కొట్టావద్దు తిట్టావద్దు, పురాతన సంస్కృత గ్రంథాల్లో ఉన్న వాటి అసలు అర్థాలను చెబుతూ వాటిని జనంలోకి మరింతగా తీసుకువెళితే చాలు. ముంజేతిని చూసుకొనేందుకు అద్దాలు అవసరం లేదు. ఇదే అంశంపై మద్రాస్ హైకోర్టులో దాఖలైన ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని 2020 నవంబరులో జస్టిస్ ఎం సత్యనారాయణన్, జస్టిస్ ఆర్ హేమలత డివిజన్ బెంచి కొట్టివేసింది. ఎస్ కాశీరామలింగం దాఖలు చేసిన ఈ వ్యాజ్యంలో బిజెపి నేత, న్యాయవాది ఆర్‌సి పాల్ కనకరాజ్ వాదించారు. ఉనికిలో లేని మనుస్మృతిని నిషేధించాలని పార్లమెంటు సభ్యుడు కోరుతూ చేసిన ప్రసంగం అశాంతికి, వివిధ తరగతులను రెచ్చగొట్టటానికి దోహదం చేసినందున సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటించాలని కోర్టును కోరారు. ప్రసంగం చేయటమే గాక దాన్ని నిషేధించాలని కూడా డిమాండ్ చేశారన్నారు. మనుస్మృతి రాజ్యాంగ బద్ధమైనదేమీ కాదని, అందువలన దాన్ని ఫలాన విధంగానే చదవాలనే నిబంధనేమీ లేదని, రెండు వేల సంవత్సరాల నాటి గ్రంథానికి భాష్యాలు చెప్పవచ్చని అందువలన ఎంపీపై చర్య తీసుకోవాల్సిన అవసరం లేదని కోర్టు తీర్పు చెప్పింది. దానిలో చెప్పిన నైతిక నియమావళి రాజ్యాంగబద్ధం కాదని, వాటిని అమలు జరపలేమని న్యాయమూర్తులు పేర్కొన్నారు. వాద ప్రతివాదనల సందర్భంగా తమ పిటీషన్‌ను ఉపసంహ రించుకొని రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన అంశాలతో మరొక పిటీషన్ దాఖలు చేసేందుకు అనుమతించాలని న్యాయవాది పాల్ కనకరాజ్ కోర్టును కోరారు. చివరికి పిల్‌ను కోర్టు కొట్టివేసింది. ఈ అంశం మీదే జిల్లా కోర్టులో ఒక ప్రైవేట్ కేసును దాఖలు చేశారు.దాన్ని ఈ నెలలో హైకోర్టు కొట్టివేసింది. మద్రాస్ హైకోర్టు తీర్పు మరో ఉదంతాన్ని గుర్తుకు తెచ్చింది. కర్ణాటకలో మైసూరు విశ్వవిద్యాలయ విశ్రాంత ప్రొఫెసర్, ప్రముఖ రచయిత, హేతువాది కెఎస్. భగవాన్. రామాయణం ఉత్తరకాండలో ఉన్న వాటిని గురించి చెప్పినందుకు హిందూత్వవాదులు అంతుచూస్తామని బెదిరించారు. గత కొద్ది సంవత్సరాలుగా ఆయన ఈ అంశాలను చెబుతున్నారు. ఉత్తరకాండలో ఉన్నదాని ప్రకారం రాముడు పదకొండువేల సంవత్సరాలు పాలించలేదని, పదకొండు ఏళ్లు మాత్రమే రాజుగా ఉన్నట్లు, అడవుల్లో తాను మద్యం తాగుతూ సీతాదేవిని కూడా తాగమని కోరినట్లు, కొందరు రామరాజ్యం తెస్తామని చెబుతున్నారని, రాముడు ఆదర్శప్రాయుడేమీ కాదని భగవాన్ చెప్పిన అంశాలు తమ మనోభావాలను గాయపరచినట్లు కొందరు ప్రైవేటు కేసును దాఖలు చేశారు. సీతాదేవిని అడవుల పాల్జేసి పట్టించుకోని, శూద్రుడైన శంబుకుణ్ని వధించిన రాముడిని ఎలా సమర్థిస్తారని భగవాన్ ప్రశ్నించారు. "ప్రొఫెసర్ కల్‌బుర్గి, గోవింద్ పన్సారే, నరేంద్ర దబోల్కర్‌లను హత్య చేసినవారు ఇప్పుడు నన్ను కూడా చంపుతామని బెదిరిస్తున్నారు. వారికి నేను చెప్పదలచుకున్నది ఒక్కటే. మీరు మా మీద దాడి చేయవచ్చు, ముక్కలుగా నరకవచ్చు కానీ మా రచనలు సజీవంగానే ఉంటాయి. వారు నన్ను చంపవచ్చు తప్ప. నా వైఖరిని మార్చలేరు" అని భగవాన్ స్పష్టం చేశారు. ఈ వివాదం తరువాత కొంత మంది అసలు ఉత్తరకాండను వాల్మీకి రాయలేదని, తరువాత కొందరు దాన్ని చేర్చారని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. రామాయణాలు అనేకం ఉన్నాయి. దేన్ని సాధికారికంగా తీసుకోవాలో చెప్పినవారెవరూ లేదు. ఎవరికీ అలాంటి సాధికారత లేదు. ఎవరైనా పుచ్చుకుంటే దానితో అంగీకరించాలని కూడా లేదు. మనుస్మృతిలో రాసినవి, వాటి ఆచరణ చూసి తన మనోభావాలు తీవ్రంగా గాయపడిన కారణంగానే బాబాసాహెబ్ అంబేద్కర్ వంద సంవత్సరాల క్రితమే దాన్ని తగులబెట్టి నిరసన వెల్లడించారు. సదరు మనువాదాన్ని మరింతగా ముందుకు తీసుకుపోవాలని, అది లేకుండా రచించిన రాజ్యాంగాన్ని విమర్శిస్తూ ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక సంపాదకీయాలు రాసింది. రాజ్యాంగ నిర్మాతలు పక్కన పెట్టిన మనుస్మృతిని తమ న్యాయశాస్త్ర విద్యార్థులకు పాఠ్యాంశంగా పెట్టాలని ఢిల్లీ విశ్వవిద్యాలయం నిర్ణయించింది. కోర్టులలో అమలు చేసే శిక్షాస్మృతులను పాఠాలుగా చెప్పాలి, శిక్షణ ఇవ్వాలి తప్ప ఇలాంటి చర్యలతో అధికారికంగా మనువాదులను తయారు చేసే వ్యవహారం తప్ప మరొకటి కాదు. ఇలాంటి బలవంతాలు చేసే శక్తులు ఒక వైపు రెచ్చిపోతుంటే మరోవైపు దాన్ని వ్యతిరేకించేవారు కూడా ఎప్పటికప్పుడు తయారవుతారు. నూతన ఆర్థిక విధానాల పేరుతో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంస్కరణలు దేశంలో ఆర్థిక అసమానతలను మరింతగా పెంచి, కార్పొరేట్ జలగలకు జనాలను అప్పచెప్పాయి. వాటిని మరింత వేగంగా అమలు జరుపుతున్న బిజెపి నూతన విద్యావిధానం పేరుతో తన కాషాయ ఎజెండాను దేశం మీద రుద్దేందుకు పూనుకుంది. దానిలో భాగమే సిలబస్‌లో మనువాదాన్ని చేర్చటం. మరింతగా మనువాదులను న్యాయ వ్యవస్థలో చేర్చేందుకు వేసిన పథకమిది. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు విద్య, సమాన హక్కులు, సాధికారతను పూర్తిగా వ్యతిరేకించే తిరోగమన భావాలను బలవంతంగా అధ్యయనం చేయించేందుకు చూస్తున్నారు. అంతేకాదు, శూద్రులు, దళితులుగా ఉన్న 85 శాతం మంది గురించి కూడా దాన్నిండా వ్యతిరేకతలే, మొత్తంగా మన రాజ్యాంగానికి, దానికి స్ఫూర్తికి వ్యతిరేకమైనది. ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో ఉన్న బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో భగత్ సింగ్ స్టూడెంట్స్ మోర్చా (బిఎస్‌ఎం)కు చెందిన వారు డిసెంబరు 25న మనుస్మృతి గ్రంథంపై ఒక చర్చ నిర్వహించారు. తరువాత తగుల బెట్టేందుకు నిర్ణయించారు. ఆ సందర్భంగా ముగ్గురు విద్యార్థినులతో సహా 13 మందిని పోలీసులు అరెస్టు చేసి కేసు పెట్టారు. పదిహేడు రోజుల తరువాత వారు బెయిలు మీద జనవరి 11న విడుదలయ్యారు. ఈ విశ్వవిద్యాలయంలో మనుస్మృతిపై పరిశోధన చేసే వారికి ఫెలోషిప్ ఇస్తున్నారు. దాని గురించి చర్చించేవారిని తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు. స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మన నేతన్నలను దెబ్బతీసిన విదేశీ వస్త్రదహనం ఒక పోరాట రూపంగా ఉన్న సంగతి తెలిసిందే. అదే విధంగా దిష్టిబొమ్మల దహనం కూడా. సమాజంలో స్త్రీలు, మెజారిటీ కులాల వారిపట్ల వివక్ష, దురాచారాలను ప్రోత్సహించే మనుస్మృతికి వ్యతిరేకంగా ఒక నిరసన రూపంగా దాని దహనాన్ని అంబేద్కర్ ఎంచుకున్నారు. తొలిసారిగా 1927లో స్వయంగా ఆపని చేశారు. అప్పటి నుంచి ప్రతి ఏటా డిసెంబరు 25ను మనుస్మృతి దహన దినంగా పాటిస్తున్నారు. ఎక్కడో అక్కడ అది కొనసాగుతూనే ఉంది. బెనారస్ విశ్వవిద్యాలయ విద్యార్థులు హింసాకాండకు, దాడులకు పాల్పడ్డారంటూ తప్పుడు కేసులు పెట్టారు. కస్టడీలో పోలీసులు వారిని కొట్టారు, దుస్తులు చించివేశారు, బెదిరించారు.

# లెక్కలు తేలుతున్నాయ్...!

## గ్రామాల్లో కొనసాగుతున్న 'రైతు భరోసా' సర్వే




**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్ బ్యూరో :** రైతు భరోసా పథకం పట్టాలెక్కనుంది. జనవరి 26 న ఈ పథకంను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనుంది. అర్హులైన రైతుల ఖాతాల్లో పంట పెట్టుబడి సాయాన్ని జమ చేయనుంది. అయితే ఈ స్కీమ్ కు యోగ్యత లేని భూములను పక్కన పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీని కోసం ప్రత్యేకంగా సర్వేను కూడా ప్రారంభించింది.

గ్రామాల్లో కొనసాగుతున్న సర్వే

జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా స్కీమ్ సర్వే గత కొన్ని రోజుల నుంచి జోరుగా కొనసాగుతోంది. ఈ సర్వేలో భాగంగా సాగుకు యోగ్యంగా లేని భూములను గుర్తిస్తున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ బృందాలు సర్వే నెంబర్ల వారీగా పరిశీలిస్తున్నారు. అందుకు అనుగుణంగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేస్తూ%ొ% లెక్కలను రికార్డు చేస్తున్నారు. ఈ సర్వేలో ప్రధానంగా%ొ% సాగుకు యోగ్యంగా లేని భూములు, గృహాలు నిర్మించుకున్న భూములు, లే అవుట్లుగా మారిన భూములు, కమర్షియల్ అవస రాలకు వినియోగిస్తున్న భూములు, నాలా కన్వర్షన్ అయిన భూములు, ప్రభుత్వం సేకరించిన భూముల ను సర్వే బృందాలు గుర్తిస్తున్నారు. మండలాల్లో తహసీల్దార్లు, వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో ఈ సర్వేలు కొనసాగుతున్నాయి. ఆర్వోఆర్ పట్టాదారు పాస్‌పుస్తకాల జాబితా ఆధారంగా ఫీల్డ్ సర్వే చేస్తున్నారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వెంచర్ల గా ఉన్న భూములపై దృష్టి సారించారు. ఫాం లాండ్స్ పేరుతో జరిగిన భూమార్పిడి దస్త్రాలను పరిశీలిస్తూ వాటిని పక్కన పెట్టనున్నారు. ఇప్పటికే చాలా మండ లాల్లో యోగ్యత లేని భూములను గుర్తించినట్లు తెలిసింది. ప్రస్తుతం సర్వేలో గుర్తిస్తున్న భూముల వివరాలతో కూడిన జాబితాలను సిద్ధం చేస్తున్నారు. ఈ జాబితాలను గ్రామ సభల ముందు ఉంచుతారు. చదివి వినిపిస్తారు. చర్చించిన అనంతరం ఆమోదం తీసుకుంటారు. అభ్యంతరాలు ఉంటే వాటిని పరిశీ లిస్తారు. ఆ తర్వాత ఈ వివరాలను ఆన్ లైన్ లో ఎంట్రీ చేస్తారు. ఈ భూములకు రైతు భరోసా పథకం వర్తింప చేయరు. మిగిలిన భూములకు మాత్రం%ొ% పంట పెట్టుబడి సాయం అందిస్తారు. రైతు భరోసా సర్వే పూర్తి అయిన తర్వాత... జిల్లా వ్యాప్తంగా సాగు చేసే భూములు ఎన్ని ఉన్నాయనే దానిపై పూర్తి స్థాయిలో క్లారిటీ రానుంది. దీని ద్వారా అన్ని లెక్కలు తేలే అవకాశం ఉంది.

**రైతు భరోసా మార్గదర్శకాలు:**

రైతు భరోసా స్కీమ్ ఈ నెల జనవరి 26 నుంచి అమలు చేస్తారు.

రైతు భరోసా స్కీమ్ కింద ఎకరాకు రూ. 12000 పంట పెట్టుబడి సాయం అందిస్తారు.

భూ భారతి (ధరణి)లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూములకే పంట పెట్టుబడి సాయం అందుతుంది. అర్హత లేని భూములను తొలగిస్తారు.

ఆర్వోఎఫ్ఆర్ పట్టాదారులు కూడా రైతు భరోసాకు అర్హులవుతారు

డీబీటీ (నగదు బదిలీ) పద్ధతిలో రైతు భరోసా సహాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తారు.

ఎన్ఐసీ, హైదరాబాద్ ఐటీ భాగస్వామిగా బాధ్య తలు నిర్వహిస్తారు.

రైతు భరోసా స్కీమ్ ను వ్యవసాయశాఖ సంచాలకులు అమలు చేస్తారు.

జిల్లా కలెక్టర్ పథకం అమలును పర్యవేక్షిస్తూ, సమ స్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి బాధ్యులుగా ఉంటారు.

# నేర పరిశోధన నందు సాక్షాదారాలు ముఖ్యం: ఎస్పీ గౌష్ ఆలం

### నూతన పోలీసు కానిస్టేబుల్ లకు మూడు వారాల శిక్షణ పూర్తి
### శిక్షణలో పాల్గొన్న 145 నూతన కానిస్టేబుల్
### ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నా జిల్లా ఎస్పీ గౌష్ ఆలం






వాస్తవ నేస్తం ఆదిలాబాద్: నేర పరిశోధన నందు సాక్షాదారాలు ముఖ్యమైనవి జిల్లా ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. జిల్లాకు నూతనంగా విచ్చేసిన కానిస్టేబుల్ లకు ఐదు వారాలపాటు సిబ్బందికి వివిధ అంశాలలో నిష్ణాతులైన సిబ్బంది చేత పోలీస్ స్టేషన్ విధులు, ప్రస్తుత పోలీస్ విధి విధానాలు అంశాలపై శిక్షణను అందించారు. శిక్షణలో భాగంగా సిబ్బంది కోర్టు డ్యూటీ విధులు, రిసెప్షన్ విధులు, పిటీషన్ మేనేజ్మెంట్ విధులు, బ్లూ కోర్ట్, డయల్ 100, పెట్రోలింగ్, బిట్ సిస్టం, అనుమానితులను పరిశీలించడం, నేర నియంత్రణ, నేర పరిశోధన, సిసిటిఎన్ఎస్, సైబర్ క్రైమ్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. శనివారం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నా జిల్లా ఎస్పీ గౌష్ ఆలం పాల్గొని మాట్లాడారు. కోర్టుల నందు నేరం నిరూపించేందుకు సాక్షదారాలను పరిరక్షిస్తూ పరిశోధన చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు దారుల పట్ల న్యాయంతో వ్యవహరిస్తూ తక్షణమే సిబ్బందిని కేటాయించి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా వెనుకబడిన తరగతులు వారి పట్ల, ఆదివాసుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ న్యాయం చేకూర్చే విధంగా చర్యలను తీసుకొని ప్రజలకు పోలీసుల పట్ల ఉన్న గౌరవాన్ని కీర్తిని పెంపొందించే దిశగా కృషి చేయాలని సూచించారు. న్యాయం ప్రతి ఒక్కరికి సమానమే అనే అంశాన్ని ప్రతి ఒక్కరూ మనసులో ఉంచుకుని విధులను నిర్వర్తించాలని సూచించారు. పోలీసు విధులను కమ్యూనికేషన్ వ్యవస్థ కీలకమైనది వాటిని ఉపయోగించే విధానాన్ని నేర్చుకొని అమలుపరచాలని సూచించారు. పోలీసులలో ముఖ్యంగా శారీరక మరియు మానసిక ఒత్తిడిలకు గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి సమస్యలనైనా ఎదుర్కొనే విధంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా శిక్షణను అందించి తమ వంతు పాత్ర కీలకంగా పోషించిన మరియు కోర్టు విధులు న్యాయపరంగా వచ్చే సమస్యలపై వివరించిన మాజీ పీపి రమణారెడ్డి, ఫిజికల్ మేనేజ్మెంట్పై శిక్షణ అందించిన పురుషోత్తం రెడ్డి, సుధీర్ రెడ్డిలను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ శిక్షణ ను పూర్తి చేయడంలో కీలకపాత్ర పోషించిన డబ్ల్యూ పిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు రిజర్వ్ ఇన్స్పెక్టర్ వెంకట్ ని జిల్లా ఎస్పీ అభినందించారు.

## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి
### జిల్లా పాలనాధికారి రాజర్షి షా



**వాస్తవ నేస్తం ఆదిలాబాద్:** పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షాఅన్నారు. శనివారం పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ.. విద్యార్థులు పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలంటే వచ్చే నెలన్నర రోజులు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధవహించి, తమ పిల్లల చదువు పైనే దృష్టిసారించేలా చూడాలని అన్నారు. పరీక్షల పైన దృష్టి సారించి మొబైల్, టీవీలకు దూరంగా ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులు ఇంట్లో ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించి భవిష్యత్తులో మంచి ఉన్నత శిఖరాలకు చేరేలా తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని ఆన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రణీత, డీసీబీ సెక్రటరీ గజేందర్, ఆరోగ్య పాఠశాల అనుసంధాన కర్త అజయ్, విద్యార్థులు తల్లిందండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబానికి ఆర్థిక చేయూతనందించిన తోటి కానిస్టేబుల్లు
### కానిస్టేబుల్ కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం



వాస్తవ నేస్తం,ఆదిలాబాద్: ఉమ్మడి అదిలాబాద్ జిల్లా 2004 ఏఆర్ బ్యాచ్ కి చెందిన కానిస్టేబుల్ అక్తర్ ఈనెల 2 తేదీన అనారోగ్య కారణంగా మృతి చెందాడు. భాదిత కుటుంబానికి ఆర్థిక చేయుత ఇవ్వడానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కు చెందిన 2004 సివిల్ అండ్ ఏఆర్ బ్యాచ్ ఆర్థికంగా ముందుకు వచ్చి వాళ్ళ కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి 2004 బ్యాచ్ తరపున, ఆర్ఐ డి వెంకట్, కిషోర్, ప్రవీణ్, అజయ్, రాందాస్, ప్రకాష్, విజయ్, రాజేశ్వర్, ధనరాజ్, సతీష్, కైలాష్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు గుంతల మయం.. ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



వాస్తవ,నేస్తం,పలిమెల: జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహాదేవపూర్ లో ప్రధాన రహదారి చాలా రోజులుగా గుంతల మయంగా మారింది. ఈ రోడ్డు కుండా ప్రయాణం చేసే వాహనదారులు, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా ఈ రోడ్డు గుండా ఓవర్ లోడ్ లారీల రావడంతో చాలా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి. దీంతో ద్విచక్ర వాహనాలు ఇతర చిన్న వాహనాలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ వెళ్లాల్సిన వస్తోంది. రోడ్డుపై ఏర్పడిన గుంతలను వెంటనే వెంటనే పూడ్చి ప్రజల రాకపోకలు ఇబ్బంది కలగకుండా చూడాలని మహాదేవపూర్ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## మండలంలో అడిషనల్ కలెక్టర్ పర్యటన



**వాస్తవ నేస్తం,పలిమెల:** మండలంలో ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ కి సంబంధించిన స్థలాన్ని అడిషనల్ కలెక్ట పరిశీలించారు. పిహెచ్సి బిల్డింగ్ పనులను అదేవిధంగా పలిమెల గ్రామపంచాయతీ బిల్డింగ్ అంగన్వాడి సెంటర్ల పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వాయిపేట గ్రామపంచాయతీకి సందర్శించి తెలంగాణ ప్రభుత్వం యొక్క ప్రతిష్టాత్మకమైన పథకాలు అయినా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఆఫీసర్లు సాయిల్, రవీందర్, ఎంపీ ఓ ప్రకాష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాల పై అవగాహన




**వాస్తవ నేస్తం,భీంపూర్:** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం భీంపూర్ మండల కేంద్రంలో మహిళా సమైక్య సమావేశం నిర్వహించి మహిళకు గృహహింస, గర్భలింగ నిర్ధారణ పరీక్ష, బాల్య వివాహం, ఫోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్, మహిళల సాధికారత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సాధికారత జెండర్ స్పెషలిస్ట్ కోటేశ్వర్,కృష్ణవేణి, ఏపీఎం ప్రసాద్ రాజ్,మహిళాలు, సీసీ లు,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి మరవని ఒక గొప్ప నాయకుడు ఎన్టీఆర్

**అడేగామ (కే) లో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు**



**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** నందమూరి తారక రామారావు అనేది ఒక పేరు కాదు.. అదొక సంచలనమని, రాజకీయాల్లో మహా నాయకుడిగా రాణించి, తెలుగుదనానికి ప్రతి రూపంగా నిలిచి, తెలుగు జాతి మరవని గొప్ప నాయ కుడని స్థానిక టిడిపి నాయకులు అన్నారు. ఇచ్చోడ మండలంలోని అడేగామ (కే) గ్రామంలో శనివారం ఎన్టీఆర్ 29 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలాలు వేసి నివాళులు అర్పించారు. నిరుపేదలకు ఆహారభద్రత, పక్క ఇండ్లు కల్పించడం లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి, పేదల గుండెల్లో ఎన్టీఆర్ స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారని టిడిపి నాయ కులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి పోత రెడ్డి, నాయకులు ఎస్ కే వలి, ఎస్ ఆర్, గంగయ్య, కాళ్ల దివాకర్ రెడ్డి, లచ్చన్న, శ్రీనివాస్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే పారదర్శకంగా ఉండాలి

**జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి**

**సాగేతర భూముల సర్వే పరిశీలన**



**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** సాగేతర భూముల సర్వే పారదర్శకంగా చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి అన్నారు. రైతు భరోసా పథకంలో భాగంగా రెవెన్యూ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న సాగేతర భూముల సర్వేను శనివారం ఇచ్చోడ మండలంలోని కోకస్ మన్నూర్ గ్రామంలో ఆయన పరిశీలించారు. భూముల వివరాలను జాగ్ర త్తగా సేకరించాలన్నారు. అర్హులైన వారికి తప్ప, అన ర్హులకు రైతు భరోసా అందరాదని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలు తూచ తప్పకుండా పాటించేలా చూడాలన్నారు. గ్రామంలోని మసీదు సమీపంలో ఏర్పాటు చేసిన వెంచర్ ను అధికారులు గుర్తించారు. దీనిని సాగేతర భూమిగా నమోదు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జాదవ్ కైలాస్, ఏఈఓ సుప్రియ, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ మోహన్, పంచాయతీ కార్యదర్శి ఆడే మహేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు: తహశీల్దార్ నలంద ప్రియ

**అక్రమ ఇసుక డంపులు సీజ్**



వాస్తవ నేస్తం,భీంపూర్: అక్రమంగా ఇసుక నిల్వ చేసిన తరలించిన చర్యలు తప్పవు అని తహశీల్దార్ నలంద ప్రియ అన్నారు. మండలంలోని గుబిడి గ్రామం పెన్ గంగా నది పరీవాహక ప్రాంతాన్ని తహశీల్దార్ నలంద ప్రియ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెన్ గంగా నది నుండి ఇసుకను తొడుతున్న ప్రాంతాన్ని సిబ్బందితో కలిసి పరిశీలించి అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపులను గుర్తించి దాదాపు 25 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేశారు. ఆమె వెంట రెవెన్యూ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

## సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి



**వాస్తవ నేస్తం,తలమడుగు:** మండల కేంద్రంలో జరుగుతున్న రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిర ఇళ్ల సర్వేను మండల ప్రత్యేక అధికారి గజానన్, తాసిల్దార్ రాజమోహన్, ఎంపీడీవో చంద్రశేఖర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి గజానాన్ మాట్లాడుతూ.. నాలుగు పథకాలకు సంబంధించిన సర్వేను మండల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈనెల 16 సర్వే మొదలైందని, 20వ తేదీ వరకు సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సర్వే తర్వాత గ్రామాలలో గ్రామసభల ద్వారా అర్హులను గుర్తించడం జరుగుతుందన్నారు. సర్వేకు ప్రజలు సహకరించాలని తెలిపారు. మరోవైపు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు భరోసాకు సంబంధించిన సర్వే వివరాలను మండల వ్యవసాయ అధికారి ప్రమోద్ రెడ్డి వివరించారు. నాలుగు పథకాల సర్వే తీరును జిల్లా అదనపు న్యాయమూర్తి శ్యామల దేవి కోడదు గ్రామంలో మండల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తలమడుగు గ్రామపంచాయతీ కార్యదర్శి గజానన్, వ్యవసాయ విస్తరణాధికారి స్ఫూర్తి, తదితరులున్నారు.

## కార్మికుల సంక్షేమానికై ప్రతి ఒక్కరు పాటుపడాలి

**ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్**




**వాస్తవం నేస్తం,ఇచ్చోడ :** కార్మికుల సంక్షేమానికై ప్రతి ఒక్కరు పాటుపడాలనీ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్ అన్నారు. కార్మికుల హక్కుల కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం ఇచ్చోడ లో నిర్వహించిన జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లా డారు. రానున్న మార్చి నెల 11న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా మహాసభ సమావేశాలకు ముందు అన్ని మండలాల్లో భవన నిర్మాణం కార్మిక సంఘం సభలను నిర్వహించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఏప్రిల్ 21, 22 తేదీలలో రాష్ట్ర మహాసభ నిర్వహించ నున్నామని ఆయన వెల్లడించారు. జిల్లా మహా సభకు జిల్లాలోనింహవన నిర్మాణ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గాజంగుల రాజు, మండల అధ్యక్షులు రేణిగుంట సురేష్, ఏఐటియూసి జిల్లా కార్యదర్శి కల్లెపల్లి గంగయ్య, జిల్లాలోని 15 మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అధ్యక్షుడికి సన్మానం



**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** మండల బీజేపీ నూతన అధ్యక్షుడిగా నియామితులైన తహరి రమేష్ ను శనివారం మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానందం ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని జిల్లా అధ్యక్షులు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయ కులు ముస్తపురే అశోక్, సింద కిషన్ రావ్, కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా రైతు భరోసా సర్వే



**వాస్తవ నేస్తం బజార్ హాత్నూర్:** మండలంలోని చందు నాయక్ తండ గ్రామ పంచాయతీలో శనివారం రైతు భరోసా సర్వే నిర్వహించారు. ఆర్ఐ నూర్ సింగ్ ఆధ్వర్యంలో సర్వే బృందం సాగేతర భూములను పరిశీలించారు. సాగు యోగ్యతకు అనుకూలంగా ఉన్న భూములకు రైతు భరోసా పెట్టుబడి సాయంను ప్రభుత్వం అందిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలొ పంచాయతీ కార్యదర్శి బీమ్ సింగ్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్ రైతులు శ్యామ్ రావు, వెంకట్రావు, కర్తార్ సింగ్, నందు దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి రద్దు: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి వచ్చే సోమవారం ఈ నెల 20 వ తేదీన ప్రజావాణి ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ నెల 26 న అమలు చేయనున్న నాలుగు పథకాల పై సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో ఫీల్డ్ వెరిఫికేషన్ చేపడుతున్న సందర్భంగా వచ్చే సోమవారం ప్రజావాణిని రద్దు చేయడం జరిగిందని, ప్రజలు, అర్జీదారులు దీనిని గమనించి కలెక్టరేట్ కు రాకూడదని ఆయన కోరారు.

# ఆ హీరో ఎప్పటికీ నాకు ప్రత్యేకమే..

### ఊహించని పేరు చెప్పిన త్రిష



చెన్నై చంద్రం త్రిష గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు తెలుగులో హీరోయిన్ గా రాణించింది. దాదాపు అందరు స్టార్ హీరోల సినిమాల్లో నటించి ఎన్నో సూపర్ హిట్స్ అందుకుంది. చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ సరసన త్రిష. మహేష్ బాబు, పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ లతో కూడా నటించి మెప్పించింది. తెలుగులోనే కాదు తమిళ్ లోనూ సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. అక్కడ కూడా సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. కమర్షియల్ సినిమాలే కాదు లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లోనూ నటించి ఆకట్టుకుంది. ఈ మధ్య కాలంలో త్రిష టాలీవుడ్ కు దూరంగా ఉంటుంది. ఎక్కువగా ఆమె తమిళ్ సినిమాల పైనే ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా అంది త్రిష. తమిళ్ లో త్రిష వరుసగా సినిమాలను లైనప్ చేసింది. ఇప్పటికే అజిత్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే తెలుగులో మెగాస్టార్ చిరంజీవి సరసన నటిస్తుంది. వశిష్ఠ దర్శకత్వంలో చిరంజీవి విశ్వంభర అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటించింది. త్రిష వరుసగా 22 ఏళ్లుగా హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా త్రిష ఓ స్టార్ హీరో పై చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ హీరో నాకు ఎప్పుడూ ప్రత్యేకమే అని త్రిష చెప్పుకొచ్చారు.

త్రిష తన కెరీర్ లో ఎంతో మంది హీరోలతో కలిసి పని చేసింది. అలాగే ఎన్నో సూపర్ హిట్స్ అందుకుంది. తాజాగా త్రిష ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. తనకు దళపతి విజయ్ అంటే ప్రత్యేక అభిమానం ఉంది అని తెలిపింది. ఆయన ఎప్పటికీ తనకు ప్రత్యేకమే అని చెప్పుకొచ్చింది త్రిష . అలాగే విజయ్ చాలా లవ్వబుల్ పర్సన్, అతనితో పని చేయడం ఎప్పటికీ గుర్తుండిపోతుంది అంటూ దళపతిని ఆకాశానికెత్తేసింది త్రిష. ఈ ఇద్దరూ కలిసి ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించారు. ఇటీవలే లియో సినిమాలోనూ నటించారు. అలాగే విజయ్ నటించిన గోట్ సినిమాలో త్రిష స్పెషల్ సాంగ్ చేశారు.



# ఓటీటీలోకి 'విడుదల పార్ట్ 2'

తమిళ కథానాయకుడు విజయ్ సేతుపతి మంజు వారియర్ జంటగా నటించిన తాజా చిత్రం విడుదల పార్ట్ 2 ఈ సినిమాకు వెట్రి మారన్ దర్శకత్వం వహించగా.. కమెడియన్ సూరి కీలక పాత్రలో నటించాడు. 'విడుదల' చిత్రానికి కొనసాగింపుగా వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద యావరేజ్‌గా నిలిచింది. ఫస్ట్ పార్ట్ హిట్టు అవ్వడంతో భారీ అంచనాలతో పోయిన ప్రేక్షకులకు ఈ చిత్రం నిరాశ పరిచింది. అయితే రిలీజై నెల కూడా కాకుండానే ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం జనవరి 19 నుంచి తెలుగుతో పాటు తమిళం భాషల్లో స్ట్రీమింగ్ అవ్వబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. కానిస్టేబుల్ కుమరేశన్ (సూరి) ఇచ్చిన క్లూతో ప్రజదళం నాయకుడు పెరుమాళ్ అలియాస్ మాస్టార్ (విజయ్ సేతుపతి)ని పోలీసులు అరెస్ట్ చేస్తారు. దీంతో పార్ట్ 1 కథం ముగుస్తుంది. అయితే అక్కడినుంచే పార్ట్ 2 ప్రారంభం అవుతుంది. స్కూల్ పిల్లలకు పాఠాలు చెప్పుకునే పెరుమాళ్ జమీందారి వ్యవస్థకు ఎందుకు అడ్డం తిరిగాడు. ఈ క్రమంలోనే అతడు నాయకుడిగా ఎలా మారాడు. అతడి జీవితంలోకి మహాలక్ష్మి (మంజు వారియర్) ఎలా వచ్చింది. తనను పట్టించిన కానిస్టేబుల్ కుమరేశన్ చివరకు ఏం చేశాడు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# అందాలతో హీటెక్కిస్తున్న ఆషిక రంగనాథ్



ఆషికా రంగనాథ్ ఒక భారతీయ నటి, ఆమె ప్రధానంగా కన్నడ చిత్రాలలో కనిపిస్తుంది. కన్నడ చిత్రం క్రేజీ బాయ్ ఆమె తొలిసారిగా నటించింది. ఆషిక ఉత్తమ నటిగా అవార్డును అందుకుంది – రాంబో 2, రేమో, మధగజ చిత్రాలకు నామినేట్ అవ్వగా.. మధగజకి అవార్డు గెలుచుకుంది. సోషల్ మీడియా యాక్టీవ్ గా ఎప్పుడు అభిమానులకు దగ్గరగా ఉంటుంది ఈ బ్యూటీ. ఇలా కొన్ని ఫోటోలను షేర్ చెయ్యగా.. అవి కాస్త వైరల్ గా మారాయి 5 ఆగస్టు 1996న కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగుళూరుకి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న తుమకూరులో ఓ హిందూ కుటుంబంలో జన్మించింది ఆషికా రంగనాథ్.రంగనాథ్ మరియు సుధా రంగనాథ్ ఈమె తల్లిదండులు. ఈ వయ్యారి అనూషా రంగనాథ్ అక్క కూడా ఉంది. ఈమె కూడా నటిగా పని చేస్తుంది. తుమకూరులోని బిషప్ సార్గెంట్ స్కూల్‌లో చదువుకుంది మరియు జ్యోతి నివాస్ కాలేజీలో ప్రీ–ఇన్ కోసం బెంగళూరుకు వెళ్లింది. అక్కడ ఆమె క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ బెంగుళూరు పోటీ కోసం ఆడిషన్ చేసింది, మిస్ ఫ్రెష్ ఫేస్ 2014 రన్నరప్‌గా నిలిచింది. ఫ్రీస్టైల్, బెల్లీ మరియు వెస్ట్రన్‌తో సహా వివిధ డ్యాన్స్ స్టైల్స్ కూడా శిక్షణ పొందింది ఈ ముద్దుగుమ్మ. దర్శకుడు మహేష్ బాబు క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ బెంగుళూరు పోటీలో ఆమెను చూసి క్రేజీ బాయ్ మూవీలో కథానాయకిగా అవకాశం ఇచ్చారు. కథానాయకిగా ఉత్తమ డెబ్యూ యాక్ట్రెస్ అవార్డుకు ఎంపికైంది. తర్వాత కొన్ని చిత్రాల్లో నటించింది. 2023లో అమిగోస్ చిత్రంలో హీరోయిన్ గా తెలుగు తెరకు పరిచయం అయింది. గత ఏడాది నా సామీ రంగ చిత్రంలో కనిపించింది. ఈ రెండు సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిన.. తన అందంతో తెలుగు కుర్రాళ్ల మనసు దోచేసింది ఈ బ్యూటీ. ప్రస్తుతం తెలుగు విశ్వంభరలో నటించింది.

# అందాలతో అరాచకమే..

దర్శకుడు అనిల్ రావిపూడి తొలి చిత్రం 'పటాస్'. ఇందులో కళ్యాణ్ రామ్ హీరోగా నటించాడు. ఈ చిత్రం అటు డైరెక్టర్, ఇటు హీరోకు బ్లాక్‌బస్టర్ అందించడమే కాదు.. ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. 2015లో విడుదలైన ఈ చిత్రం మాస్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కగా.. ఇందులో కళ్యాణ్ రామ్ ఓ కరప్ట్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తాడు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో మూగ, చెవిటి అమ్మాయి పాత్ర.. హీరోను అన్న అని పిలుస్తుంది. అలాగే మూవీలో అదే అత్యంత కీలకమైన రోల్. ఆ పాత్రలో నటించిన అమ్మాయి మరెవరో కాదు.. హైదరాబాద్ నటి ప్రాచి థాకేర్. సినిమాలో కనిపించింది కాసేపే అయినప్పటికీ.. తన నటనకుగానూ మంచి మార్కులు దక్కించుకుంది. మరి ఇప్పుడీమె ఏం చేస్తోంది.? ఎలా ఉందో తెలుసుకుందామా..

హైదరాబాద్‌కు చెందిన ఈ బ్యూటీ.. తెలుగుతో పాటు గుజరాతీ చిత్రాల్లోనూ నటించింది. 'సావ్‌ధాన్ ఇండియా' క్రైమ్ సిరీస్‌లో చిన్న క్యారెక్టర్లు చేసిన ప్రాచి.. పటాస్ మూవీ ద్వారా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. 'లవ్ యూ టూ', 'రాడో', 'అజయ్ గాడు', 'రాజుగారి కోడిపులావు', 'పెర్ఫ్యూమ్' వంటి చిత్రాలు చేసింది. అలాగే 'కెప్టెన్ బహదూర్', 'బ్యాడ్ ట్రిప్', 'తారి మారి ములకాతో', 'లవ్ సెక్స్ అండ్ డెత్' వెబ్ సిరీస్‌లలో నటించింది. ఇక సిల్వర్ స్క్రీన్‌పై పద్ధతిగా కనిపించే ఈ భామ.. సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తోంది. ఎప్పుడూ లేటెస్ట్ ఫోటోషూట్స్‌తో కుర్రాళ్లకు నిద్రలేకుండా చేస్తోంది. మరి లేట్ ఎందుకు ఆమె ఇన్‌స్టా ఫోటోలపై ఓ లుక్కేయండి.



Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com